**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 08 సెప్టెంబర్, 2018.

**విశాఖ భూ కుంభకోణంలో దోషులను శిక్షించాలి**

విశాఖ జిల్లాలో లో 186 ఎకరాల ప్రభుత్వ భూమి సహా రికార్డులు తారుమారు చేసిన కుంభకోణంలో దోషులను శిక్షించి భూములు స్వాధీనం చేసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ప్రభుత్వ ఆస్తులను రక్షించాల్సిన రెవెన్యూ అధికారులే భారీ అవినీతికి పాల్పడి భూములను కాజేయడం సిగ్గుచేటు. ఈ కుంభకోణంలో సిట్ అదుపులోకి తీసుకున్న మాజీ రెవెన్యూ అధికారులను కాపాడడానికి అధికార పార్టీకి చెందినవారే ప్రయత్నిస్తున్నారని వార్తలు వచ్చిన నేపధ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తన నిజాయితీని రుజువు చేసుకోవలసిన అవసరం ఉన్నది. ఈ నేరం వెనుక ఉన్న అసలు సూత్రధారులను బయటపెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. అలా చేయకపోతే ప్రభుత్వంలోని పెద్దలే రెవెన్యూ అధికార్లచేత తప్పుడు పనులు చేయించారనీ, పనిలో పనిగా అధికారులూ కొంత స్వాహా చేశారని ప్రజలు భావించవలసి వస్తుంది.

రాష్ట్రంలో పలు చోట్ల పేదలకు, దళితులకు ఎసైన్ చేసిన భూములను రికార్డులు మార్చి అక్రమార్కులు స్వాధీనం చేసుకుంటున్నారు. ఇప్పటికీ చుక్కల భూముల వివాదం ఒక కొలిక్కి రాలేదు. విశాఖ జిల్లాలోనే కాకుండా రాష్ట్రం మొత్తంగా ఉన్న భూముల రికార్డులను పూర్తి స్థాయిలో తనిఖీ చేసి అక్రమాలను సరిదిద్దాలి. అన్యాక్రాంతమైన భూములను వాస్తవ యజమానులకు చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రెవెన్యూ విభాగంలో పూర్తి పారదర్శకత ఉండేలా రికార్డులను నిర్వహించాలి. సిట్ విచారణను వేగవంతం చేసి అక్రమాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని, అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి